వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 128 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-







## ఎన్ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత


మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత

- పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు
- ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు
- ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్

హైదరాబాద్,

ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ

-మిగతా 3 లో



## సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

- నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

న్యూఢిల్లీ,

ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో

-మిగతా 3 లో



## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

- కేటీఆర్ ఇఆర్సి వద్దకు వెళ్లడం జోక్
- ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటకపడక తప్పదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,

పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ....

-మిగతా 3 లో



## రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

- రష్యాకు చేరుకున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల రష్యా పర్యటనకు బయల్దేరారు. రష్యాలోని కజాన్‌లో 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధాని బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల

-మిగతా 3 లో

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడు

## దారుణ హత్య



- మీకో దండం.. మీ పార్టీకో దండ
- కాంగ్రెస్ హయాంలో ఇంత దారుణమా
- బిఆర్ఎస్ రాజ్యంలో ఉంది ..
- ప్రమాదం ఉన్నదని చెప్తూనే ఉన్నా..
- హత్యకు నిరసనగా అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నా
- హత్యను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

జగిత్యాల,

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డి (58) దారుణహత్యకు గురయ్యారు. జగిత్యాల జిల్లా జాబితాపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం సంతోష్ అనే వ్యక్తి గంగారెడ్డిని కారుతో ఢీకొట్టాడు. ఆ తర్వాత కత్తితో పొడిచాడు. తీవ్రగాయాలపాలైన గంగారెడ్డిని స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా

-మిగతా 3 లో



## శాంతిభద్రతలపై వివేకంతో ఆలోచించండి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,

రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు.

-మిగతా 3 లో

## నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్



- హాజరవుతున్న సోనియా, రాహుల్, ఖర్గే
- నామినేషన్ కార్యక్రమానికి రేవంత్ రాక

తిరువనంతపురం,

కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం ఇచ్చాయి. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు కల్పెట్ట న్యూ బస్టాండ్ నుంచి రాహుల్, ప్రియాంక కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా

-మిగతా 3 లో

## ఇవాళ రేపు భారీ వర్షాలు..

- తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం
- వంద కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



అమరావతి/హైదరాబాద్,

ఈనెల 23,24వ తేదీల్లో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడనుందని వెల్లడించింది. రెండు రోజుల పాటు ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. తీరం వైపు వెళ్లే కొద్దీ తుఫాన్ మరింత బలపడనున్నట్లు అధికారులు తెలిపారు. తుఫాను తీరందాటే సమయంలో గంటకు 100-110 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు

-మిగతా 3 లో

## కాళేశ్వరంపై నేటినుంచి క్రాస్ ఎగ్జామినేషన్



హైదరాబాద్,

కాళేశ్వరం వ్యవహారంలో బుధవారం నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్ జరగనుంది. ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, ఉన్నతాధికారులను న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. గతంలో విచారణ చేసిన వారిని కూడా మళ్లీ పిలవనున్నారు. ఈనెల 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగనుంది. మంగళవారం నీటిపారుదలశాఖ అధికారులతో ఆయన సమావేశ మయ్యారు. వీలైనంత త్వరగా తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డీజీని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. ఆనకట్టలు నిర్మించిన సంస్థల ప్రతినిధులనూ జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులు, సంస్థల లావాదేవీల వివరాలను కమిషన్ పరిశీలించనుంది. అఫిడవిట్ దాఖలు చేసిన వి. ప్రకాశ్‌ను కూడా విచారించనుంది. ఎన్డీఎస్‌ఏ, కాగ్ నివేదికల ఆధారణంగా విచారణ జరగనుంది.

## తొమ్మిదో అంతస్తు నుంచి దూకి టెకీ ఆత్మహత్య




హైదరాబాద్,

రామంతపూర్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఆత్మహత్య కలకలం రేపుతోంది. రామంతపూర్ లోని సీఎస్ టెక్నాలజీ లో కస్టమర్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వహిస్తున్న పిన్నపాటి హరిత (24) తొమ్మిదవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. తుకారం గేట్ నార్త్ లాలాగూడ, సికింద్రాబాద్ కు చెందిన పినపాటి రమేష్ (64) కు ఇద్దరు కూతుళ్లు. ఇటీవలే పెద్ద కూతురు పెళ్లి అయింది. చిన్న కూతురు హరిత క్లైంట్ సర్వీస్ సొల్యూషన్స్ లో కస్టమర్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వర్తిస్తుంది. అక్టోబర్ 21న యధావిధిగా సాయంత్రం ఐదు గంటలకి డ్యూటీకి వెళ్లి అక్టోబర్ 22 న ఉదయం నాలుగు గంటలకు రావాల్సి ఉండగా రాలేదు.. రాత్రి 2 గంటలకు హరిత టీం లీడర్ నుంచి తండ్రి రమేష్ కి కాల్ చేసి ఈ విషయం చెప్పారు. ఆర్థిక ఇబ్బందులే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీయోల్‌లో కొనసాగుతున్న మంత్రుల పర్యటన

హాన్‌నది పునరుజ్జీవ ప్రాజెక్టు సందర్శన



హైదరాబాద్,

సియోల్: దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలంగాణ మంత్రుల పర్యటన కొనసాగుతోంది. దక్షిణ కొరియాలోని ముఖ్యమైన హన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌ను మంత్రులు, అధికారుల బృందం పరిశీలించింది. సియోల్ నగరంలో నీటి సరఫరా, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు ఈ నది కీలకంగా మారింది. కాలుష్యానికి గురైన హన్ నదిని శుభ్రపరిచి దక్షిణ కొరియా ప్రభుత్వం పునరుద్ధరించింది. మొత్తం 494 కి.మీ. విస్తీర్ణంలో ఉన్న ఈ నది.. సియోల్ నగరంలో 40 కి.మీ. మేర ప్రవహిస్తోంది. ప్రక్షాళన తర్వాత శుభ్రంగా మారి, ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక ప్రదేశం, జలవనరుగా మారింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పురపాలకశాఖ, జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు ఈ నదిని పరిశీలించారు.

## అధ్యక్ష తరహా పాలనల కోసమే జమిలి

హైదరాబాద్,

అధ్యక్షతరహా పాలన వైపు మోడీ అడుగులు వేస్తున్నారని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ఆరోపించారు. జమిలి ఎన్నికల ఉద్దేశ్యం అదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నిక తీసుకురావాలని చూస్తోందని.. దీని వల్ల చాలా ప్రమాదం ఉందని రాఘవులు ఆరోపించారు. ఒకే దేశం ఒకే ఎన్నికను దేశంలోని అనేక పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. జమిలి ఎన్నికల వల్ల ఖర్చు తగ్గిపోతుందనేది బూటకమని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన 'ఒకే దేశం- ఒకే ఎన్నికను వ్యతిరేకించండి' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మోదీ సర్కార్‌పై మండిపడ్డారు.

# అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ

-62వ ఏట అడుగిడిన హోంమంత్రి
-మోడీతో విడదీయరాని బంధం ఏర్పాటు



న్యూఢిల్లీ,

బీజేపీ అపర చాణక్యుడిగాకేంద్ర హోంమంత్రి అమిత్ షా 60వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోడీ అమిత్ షా బంధం కారణంగా ప్రతి ఒక్కూ అభినందనలు తెలుపుతున్నారు. గుజరాత్‌కు చెందిన అమిత్ షా 1964 అక్టోబర్ 22న ముంబైలో జన్మించారు. అతను గుజరాతీ వ్యాపారి కుటుంబానికి చెందినవాడు. షా మెహసానాలో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత బయోకెమిస్ట్రీ చదవడానికి అహ్మదాబాద్ వచ్చాడు. షా ఇక్కడ నుండి బయోకెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేసాడు. అతని వ్యాపారంలో తన తండ్రికి కూడా సహాయం చేశాడు. అహ్మదాబాద్‌లోని సహకార బ్యాంకుల్లో స్టాక్ బ్రోకర్‌గా కూడా పనిచేశాడు. అది 1995, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను 121 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఈ విజయంలో పార్టీ కార్యదర్శి నరేంద్ర మోదీ అవిశ్రాంత కృషికి ప్రతిఫలం లభించింది. సీనియర్ నేత కేశుభాయ్ పటేల్ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి పదవికి మరో పోటీదారు శంకర్ సింగ్ వాఘేలా ఈ నిర్ణయం నచ్చలేదు. ఎమ్మెల్యేల నుంచి భారీ మద్దతు ఉన్నప్పటికీ సీఎం, ఉప ముఖ్యమంత్రి కాలేకపోయారు. వాఘేలా తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో బీజేపీ కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగింది. 1995లో నరేంద్రమోడీని గుజరాత్ నుంచి ఢిల్లీకి రీకాల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో, పార్టీ హైకమాండ్ నుండి చాలా మంది సహచరుల వరకు అందరూ నరేంద్ర మోడీని విడిచిపెట్టినప్పటికీ, ఒక వ్యక్తి ఎల్లప్పుడూ ఆయనతో ఉన్నారు.. అయనే అమిత్ షా. అక్కడి నుంచి వారి స్నేహం మరింతగా పెరిగింది. సోహ్రాబుద్దీన్ బూటకపు ఎన్‌కౌంటర్ ఆరోపణల కారణంగా 2010లో అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2010 జూలై 25న సీబీఐ అరెస్టు చేసింది. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. షా జైలుకు వెళ్ళిన తరువాత, మోదీ అతనిని జైలు నుండి బయటకు తీసుకురావడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో షా కుటుంబానికి మోదీ అండగా నిలిచారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా అమిత్ షా గుజరాత్‌లో అడుగుపెట్టకుండా నిషేధం విధించారు. అయితే ఈ కేసులో అమిత్ షాకు క్లీన్ చిట్ లభించింది. ఈ రెండు ఘటనలు మోదీ, షా మధ్య స్నేహం బంధం బలపడింది. అప్పటినుంచి మోడీ సిఎం కావడంతో ఇక తిరుగులేకుండా పోయింది. ఇద్దరి మధ్య బంధం బలోపేతం అయ్యింది. గుజరాత్ నుంచి కేంద్రానికి ఇద్దరూ దిగుమతి అయ్యారు. మోడీతోపాటే కేబినేట్‌లో షా చోటు దక్కించుకున్నారు.

# రోల్స్ రాయల్ రిజిస్ట్రేషన్ చేసిన రామ్‌చరణ్

-స్వయంగా ఆర్టీఏ కార్యాలయానికి చెర్రీ
-చెర్రీతో ఫోటోలు దిగిన స్టాఫ్, ప్రజలు



హైదరాబాద్,

ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసులో హీరో రామ్‌చరణ్ సందడి చేశారు. తాను ఇటీవల కొనుగోలు చేసిన రోల్స్ రాయ్స్ కారు రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీఏ ఆఫీస్‌కు రామ్‌చరణ్ వచ్చారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసు స్టాఫ్, అక్కడికి వచ్చిన వారు ఆయనతో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు. రోల్స్ రాయిస్ కంపెనీకి చెందిన ఈ కారు ధర ఏకంగా ఏడున్నర కోట్లు. ఇక ఆన్ రోడ్ ధర ఇంకా ఎక్కువ. రోల్స్ రాయిస్ స్పెక్ట్రా పిలువబడే ఈ కారు ఇండియాలో రెండవ కారు అని తెలుస్తోంది. రామ్ చరణ్ కారుకు ఆయన కోరుకున్న విధంగా టీజీ 09 సీ 2727 అనే నెంబర్‌ను అధికారులు కేటాయించారు. ఆ మధ్య చరణ్, ఉపాసన ముంబైలో జరుగుతున్న అనంత్ అంబానీ పెళ్లి వేడుకలకు వెళ్ళడానికి ఎయిర్ పోర్ట్ లో ఈ రోల్స్ రాయిస్ కారులో వెళ్లగా అక్కడ వీడియోలు వైరల్ గా మారాయి. రోల్స్ రాయిస్ కారు చరణ్ స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ రాగా ఉపాసన కూడా ఈ కారులో కూతురు క్లీంకారాతో కలిసి వచ్చింది. నిజానికి రోల్స్ రాయిస్ కంపెనీ ఈ కారుని జనవరిలో రిలీజ్ చేయగా అప్పుడే చరణ్ బుక్ చేయించగా అది జూలై నెలలో మధ్యనే డెలివరీ అయింది. ఇది దేశంలో రెండవ కారు కాగా హైదరాబాద్ లో ఈ కార్ ఫస్ట్ కస్టమర్ రామ్ చరణ్ కావడం గమనార్హం.

# గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేయండి

-ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111 రివార్డు
-కర్ణిసేన బహిరంగ ప్రకటన....సోషల్ మీడియాలో వైరల్



న్యూఢిల్లీ,

గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111 రివార్డు ఇస్తామంటూ కర్ణిసేన బహిరంగంగా ప్రకటించింది. క్షత్రియ కర్ణిసేన జాతీయ అధ్యక్షులు రాజ్ షేకావత్ ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం రాజ్ షెకావత్‌కు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లారెన్స్ బిష్ణోయ్‌ని ఎన్‌కౌంటర్ చేసిన పోలీసుకు కోటి 11లక్షల 11వేల 11వందల 11 రూపాయిల రివార్డ్ ఇస్తామని తెలిపారు. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి హత్యకు సూత్రధారుడు, పాత్రధారుడు లారెన్స్ బిష్ణోయ్ అంటూ రాజ్ షేకావత్ వీడియోలో పేర్కొన్నారు. అదే సమయంలో దేశ ప్రజలకు భయం లేని భారతదేశం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు భయం లేకుండా జీవించాలంటే లారెన్స్ బిష్ణోయ్ వంటి వ్యక్తులు ఉండకూడదని తెలిపారు. ప్రజలను భయపెట్టే వ్యక్తులతో దేశానికి ఎప్పుడూ ప్రమాదమేనన్నారు. బిష్ణోయ్ గ్యాంగ్ అరాచకాలు వెలుగులోకి రావడంతో ప్రస్తుతం కర్ణిసేన లారెన్స్ బిష్ణోయ్‌ను లక్ష్యంగా చేసుకుంది. ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతున్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపుతోంది. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి గత ఏడాది డిసెంబర్5న జైపూర్‌లో హత్యకు గురయ్యారు. ఆయన హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన గోల్డీ బ్రార్ బాధ్యత వహించాడు. ఈమేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గోగమేడిని రెండు మూడు సార్లు హెచ్చరించినా వినలేదని.. దీంతో కాల్చి చంపినట్లు గోల్డీ బ్రార్ సోషల్ మీడియాలో వెల్లడించాడు. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే పోలీసులకు కోటి రూపాయిల రివార్డు అందిస్తామంటూ కర్ణి సేనకు చెందిన రాజ్ షెకావత్ మాట్లాడారు. పలు కేసుల్లో దోషిగా ఉన్న లారెన్స్ బిష్ణోయ్ ప్రస్తుతం గుజరాత్‌లోని సబర్మతి జైలులో ఉన్నాడు. జైలు నుంచి పలు హత్యలకు బిష్ణోయ్ ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఈ ఏడాది అక్టోబర్ 12న ఎన్సీపీ నాయకుడు బాబా సిద్ధిఖీని హత్య చేశారు. హీరో సల్మాన్ ఖాన్‌ను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ చాలాసార్లు బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. ఎన్నో హత్యలకు కారకుడైన లారెన్స్ బిష్ణోయ్ ఎన్‌కౌంటర్ విషయాన్ని కర్ణిసేన తెరపైకి తీసుకువచ్చింది.లారెన్స్ బిష్ణోయ్ 1993లో పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా ధత్తరన్‌వాలిలో పుట్టాడు. ఇతడి తండ్రి హరియాణా పోలీస్ కానిస్టేబుల్. కృష్ణ జింకలను అమితంగా ఆరాధించే బిష్ణోయ్ వర్గానికి చెందిన లారెన్స్ చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో చదివే సమయంలో విద్యార్థి నాయకుడు. ఇదే క్రమంలో గోల్డీ బ్రార్ పరిచయమై నేర సామ్రాజ్యంలోకి అడుగుపెట్టాడు. కాలేజీ గ్యాంగ్ వార్‌లో తన స్నేహితురాలిని సజీవ దహనం చేయడం.. లారెన్స్‌లో తీవ్ర కసిని పెంచింది. రాజస్థాన్‌లో కృష్ణ జింకలను చంపిన కేసులో నిందితుడైన సల్మాన్‌ఖాన్‌ను హత్య చేసేందుకు ప్రణాళిక వేయడం ద్వారా లారెన్స్ వార్తల్లోకెక్కాడు. ఇతడి గ్యాంగ్ కార్యకలాపాలు పంజాబ్, ఢిల్లీ, హరియాణా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లకు విస్తరించాయి.

# ఉక్రెయిన్ సమస్యకు త్వరగా పరిష్కారం

-పుతిన్‌తో భేటీలో మోడీ అభిప్రాయం



న్యూఢిల్లీ

బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశం కోసం రష్యాలోని కజాన్ నగరం వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదానికి వీలైనంత త్వరగా, శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తానని మోదీ పునరుద్ఘాటించారు. శాంతి పునరుద్ధరణకు సహకారం అందించేందుకు భారత్ సదా సంసిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రష్యా - ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ అంశంపై నేను నిరంతరం మీతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాను. నేను గతంలో చెప్పినట్టుగా సమస్యలను శాంతియుత విధానంలో పరిష్కరించుకోవాలని మేము భావిస్తున్నాం. శాంతి, స్థిరత్వం స్థాపనకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. మా ప్రయత్నాలన్నీ మానవీయతకే ప్రాధాన్యత ఇస్తాయి. రాబోయే కాలంలో కూడా సాధ్యమైన అన్ని సహకారాలు అందించడానికి భారత్ సిద్ధంగా ఉంది' అని అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోదీ చెప్పారు. కాగా బ్రిక్స్ సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ప్రస్తుతం కజాన్ సిటీలో ఉన్నారు.

# ఎన్ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత

(మొదటి తరువాయి)

మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్ లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్?లైన్?లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు అయినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్? భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూము లు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ఎన్ఐసీకి అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశానికి ప్రస్తుతం పోర్టల్ నిర్వహిస్తున్న టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో పాటు, నూతనంగా బాధ్యతలు నిర్వర్తించనున్న ఎన్ఐసీ అధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ అధికారులు హాజరు కావాలని పేర్కొన్నది. ఆ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నంబర్ 22లో ఈ జాయింట్ మీటింగ్ ఉంటుందని వివరించింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు పక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే పక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలి పోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడు దారుణ హత్య

(మొదటి తరువాయి)

మృతిచెందాడు. ఈ హత్యకు నిరసనగా జగిత్యాల పాతబస్టాండ్ వద్ద తన అనుచరులతో కలిసి జీవన్‌రెడ్డి ధర్నాకు దిగారు. కాంగ్రెస్ నాయకులకు రక్షణ లేనప్పుడు తామెందుకని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. జగిత్యాలలో భారాస ప్రభుత్వమా అని మండిపడ్డారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు మారు గంగారెడ్డి (55) హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. అనుచరుడి హత్యపై జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుచరుడిని హత్య చేయడం అంటే తనను కూడా హత్య చేసినట్లే అని ఎమ్మెల్సీ అన్నారు. హత్యకు నిరసనగా ఆస్పత్రి వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంతోషపడాలా.. తన అనుచరులను చంపేస్తున్నారని బాధపడాలో తెలియని పరిస్థితిలో తాను ఉన్నానని



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. తన అనుచరుడిని చంపిన నిందితుడు ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున డబ్బులు పంచారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు అడ్డువస్తే భౌతికంగా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నిందితుడు తన అనుచరుడిని చంపేస్తానని ముందే హెచ్చరించాడని అన్నారు. అంత హెచ్చరించినా పోలీసులు కనీసం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. జరుగుతున్న పరిణామాలను తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఇదిలా ఉండగా... మారు గంగారెడ్డి హత్యపై ఎమ్మెల్యే సంజయ్ ఆరా తీశారు. జగిత్యాల ఎస్పీకి ఎమ్మెల్యే ఫోన్ చేసి హత్య గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, హత్యలో ప్రమేయం ఉన్న ఏ ఒక్కరినీ వదలొద్దని ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహరించండి అంటూ ఎస్పీకి ఎమ్మెల్యే సంజయ్ ఆదేశించారు.

# పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

(మొదటి తరువాయి)

ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో త్వరలోనే వారి బండారం బయటపడుతుందని అన్నారు. అప్పుడు వారి రాజకీయ జీవితం క్లోజ్ అనసారు.

# ఇవాళ రేపు భారీ వర్షాలు..

(మొదటి తరువాయి)

వెళ్లవద్దని హెచ్చరించారు. తూర్పుమధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం అక్టోబరు 24, 25న పూరీ, సాగర్ ద్వీపం మధ్య తీరం దాటే అవకాశం ఉందని ఈ ప్రభావంతో అనకాపల్లి విజయనగరం, మన్యం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అల్లూరి జిల్లాల్లోని కొన్ని చోట్ల భారీ వర్షాలు, మిగిలిన చోట్ల విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కూర్మనాథ్ తెలిపారు. అలాగే తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుందని.. పారాదీప్‌కు 700 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. పశ్చిమ వాయువ్య



దిశగా కదిలి తూర్పు మధ్య బంగాళాఖాతంలో బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ 24వ తేదీ వరకు తీవ్ర తుఫానుగా మారుతుందని హెచ్చరించింది. అదే రోజు రాత్రి, 25న ఉదయం ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతమైన పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వస్తాయని.. గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. అలాగే, ఉపరితల ద్రోణి వాయుగుండం నుంచి దక్షిణ తమిళనాడు తీరం వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

# సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

(మొదటి తరువాయి)

నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. 'చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది' అని ఆర్థిక మంత్రి అన్నారు. యూన్గి÷డ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ఎ÷-లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వినియోగిస్తున్నామన్నారు. ఫలితంగా చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

# రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

(మొదటి తరువాయి)

పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, భద్రతపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇందులో పాల్గొంటారు. బ్రిక్స్‌కు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ బ్రిక్స్
సదస్సులో పలువురు నేతలను కలుసుకుంటానని చెప్పారాయన. పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరుగుతుందని మోదీ ట్వీట్‌లో తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అంతేకాకుండా విడివిడిగా కూడా పలువురు నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.. ఈ సమ్మిట్ లో యుద్ధం సహా పలు కీలక అంశాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, భద్రతపై చర్చించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రసంగంపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాని మోదీ నాలుగు నెలల్లో రష్యా పర్యటనకు వెళ్లడం ఇది రెండోసారి. ఈ ఏడాది జులైలో మోదీ రష్యాలో పర్యటించారు. యుక్రెయిన్‌పై రష్యా దాడి తరువాత మాస్కోలో ప్రధాని తొలిసారి పర్యటించారు. రష్యాలోని భారత సంతతి ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు కజాన్ వేదికగా జరిగే 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటున్నారు. 2006లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు బ్రిక్ గ్రూపును ప్రారంభించాయి. 2010లో దక్షిణాఫ్రికా చేరిన తరువాత అది బ్రిక్స్‌గా మారింది. ఈ ఏడాది జనవరిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు కూడా చేరాయి. దీంతో బ్రిక్స్ గ్రూపులో ఉన్న దేశాల సంఖ్య పదికి చేరింది.

# శాంతిభద్రతలపై వివేకంతో ఆలోచించండి

(మొదటి తరువాయి)

రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోందని అన్నారు. రాష్ట్రానికి హోంమంత్రి లేకపోవటం, పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో బిజీగా ఉండటంతోనే ఈ సమస్య తలెత్తిందని అభిప్రాయపడ్డారు. ఇకనైనా శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారని.. వారి పని వారిని చేసుకొనిస్తే శాంతి భద్రతలు, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడగలుగుతారని అన్నారు.

# నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

(మొదటి తరువాయి)

కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం12 గంటలకు ప్రియాంక నామినేషన్ వేస్తారు. ఐదేళ్లుగా పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రెండు చోట్ల గెలిచిన రాహుల్ గాంధీ వయనాడ్ నియోజకవర్గాన్ని వదులుకోవడం అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. గత వారంలో రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నికలను ఈసీ ప్రకటించింది. ఆ వెంటనే వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీని తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. నవంబర్ 13న వయనాడ్ లోక్‌సభకు ఎన్నిక జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి. కాగా, వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి పోటీగా నవ్య హరిదాస్‌ను బీజేపీ పోటీలోకి దింపింది. బీజేపీలో డైనమిక్ నేతగా నవ్య హరిదాస్‌కు పేరుంది. వృత్తిరీత్యా మెకానికల్ ఇంజనీర్ అయిన ఆమె 2007 బీటెక్ పూర్తి చేశారు. కోజికోడ్ కార్పొరేషన్ కౌన్సిలర్‌గా, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా నవ్యహరిదాస్ సేవలందించారు. ఇదిలావుంటే మంగళవారం ఢిల్లీలోని తన నివాసం నుంచి రాహుల్ సోదరిత ప్రియాంకతో కలసి వాయనాడ్ కు బయలుదేరారు. బుధవారం వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకాగాంధీ వాద్రా నామినేషన్ వేయనున్నారు. ఈ నేపథ్యంలో సోదరితో కలిసి రాహుల్‌గాంధీ వాయనాడ్‌కు బయలుదేరారు. రాత్రికి అక్కడే బస చేసి రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. తాను రాజీనామా చేసినా తాను ఇక్కడి ప్రజలకు దూరం కాబోనని, ఇక్కడి నుంచి తన సోదరిని బరిలో దించుతామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల కాంగ్రెస్ హైకమాండ్ ప్రియాంకాగాంధీని వాయనాడ్ లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించింది. ఇదిలావుంటే ప్రియాంక నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ సిఎం రేవంత రెడ్డి మంగళవారం సాయంత్రం కేరళకు బయలుదేరారు.

## సంపాదకీయం

# మద్యం ఆదాయ మత్తులో ప్రభుత్వాలు !

ఉమ్మడి ఎపిలోని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యాన్ని ఆదాయంగా చూస్తున్నా యే తప్ప..మరోటి కాదు. మద్య నిషేధంతో ప్రజలకు మేలు చేసే ఆలోచనలు తేకుండా పోతున్నాయి. తమ ఎన్నికల హామీల అమలు, రాష్ట్రాన్ని నడిపేందుకు మద్యం ప్రధాన ఆదాయవనరుగా మారింది. ఈక్రమంలో మద్య నిషేధం కావచ్చు..పరిమిత మద్యం విధానం కావచ్చు..అమలు కావడం లేదు. మద్యంతో సంసారాలు గుల్ల అవుతున్నాయి. ప్రజలు తాగుడుకు బానిసలు అవుతున్నారు. ఇవేవీ ప్రభుత్వం ఆలోచించ డం లేదు. ముఖ్యంగా యువత గుట్కా, మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి బానిసలు అవుతున్నారు. దీనినుంచి బయటపడే ఆలోచన చేయడం లేదు. నిజానికి మద్యాన్ని నియంత్రించాలి.అందరికీ అందుబాటు లో ఉంచకుండా చూడాలి. తాగుడు వల్ల కుటుంబాలు సర్వ నాశనం అవుతాయని, నేరాలు పెరుగు తాయని, ముఖ్యంగా మహిళలపై హింస పెచ్చరిల్లుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. నేపథ్యంలోనే మద్యనిషేధం, మద్యంపై నియంత్రణ వంటి డిమాండ్లు ముందుకొచ్చాయి. మనకున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులరీత్యా ఇలాంటి సమాజ, కుటుంబ శ్రేయస్సుకు దోహదపడే మద్యం విధానాన్ని అనుసరించాలి. ఆదాయాన్ని పెంచుకోవటానికో, మద్యం ప్రియులను సంతృప్తిపరచటానికో, అనుయా యుల ఆదాయ వృద్ధికో మద్యం పాలసీ ఉండరాదు. కుటుంబ పోషణకే చాలీచాలని ఆదాయాలతో సతమతమవుతున్న కోట్లాదిమంది పేదలూ, సామాన్యులూ ఉన్న సమాజం మనది. అలాంటి కుటుంబాలు మరింతగా దిగజారిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! మద్యపానాన్ని నిరుత్సాహపరిచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. కానీ అలా జరగడం లేదు. గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టే క్రమంలో మద్యం నియంత్రణపైనా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. దీనిని ఆదాయంగా చూడకుండా ప్రజల జీవితాలను గుల్ల చేసేదిగా చూడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళు పాలించిన జగన్ మద్యాన్ని సొంత ఆదాయవనరుగా చేసుకుని చీప్ లిక్కర్ అమ్మకాలతో వేలకోట్లు దండుకున్నారని విపక్ష టిడిపి, బిజెపిలు ఆరోపించాయి. మద్యం కొత్త బ్రాండ్లు వచ్చాయి. ఆదాయం దండిగా పెరిగింది. కానీ అభివృద్ధి మాత్రం జరగలేదు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో కూడా మద్యనిషేధమో లేదా పాక్షిక నిషేధమో ఎజెండాగ లేకుండా పోయింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్య విధానం తాగుడును మరింత ప్రోత్సహించేదిగా ఉండడం ఆందోళన కరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన విధానాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు చేసిన ప్రకటనలో నిజాయితీ కనిపించడం లేదు. నాణ్యత మాటల్లోనే కానీ, విధానంలో కనపడలేదు. పాత సిండికేట్ విధానాన్ని ఈ కొత్త పాలసీ మళ్లీ తెర మీదికి తెచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రయివేటు మద్యం షాపులను తీసుకురావడమంటేనే మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించటం అవుతుంది. అధికార పార్టీకి చెందిన వారే పోటీపడి మద్యం దుకాణాలు దక్కించుకున్నారు. దీనిని సిఎం చంద్రబాబు కూడా అంగీకరించారు. మద్యం వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి, పోటాపోటీగా అమ్మకాలను సాగించటానికి అవకాశం ఇచ్చినట్టవుతుంది. ఇలా వీధివీధినా మద్యం సులభంగా లభ్యం కావడం అనేది ఏ రకమైన అభివృద్ధి అన్నది ప్రబుత్వ పెద్దలు చెప్పాలి. ఇది ఓరకంగా ప్రజలను ఈ ఊబిలోకి లాగడమే తప్ప మరోటి కాదు. రెక్కాడితే కానీ డొక్కాడని వారు సంపాదించిన రోజువారీ కూలీని మద్యానికి తగలేస్తున్నారు. మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని, కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందే తప్ప ఆరోగ్యకర సమాజానికి బాటలు వేయడం లేదు. ఎన్నికల సమయంలో మద్య నిషేధమూ, నియంత్రణ ప్రచారాస్త్రాలు అయితే, 2024 ఎన్నికల వేళ రాష్ట్రంలో నాణ్యమైన మద్యం దొరకటం లేదన్న మద్యం ప్రియుల ఫిర్యాదు ఒక ప్రచారాంశంగా మారింది. నాణ్యమైన మద్యం, బ్రాండెడ్ మద్యం, తక్కువ ధరకు మద్యం అన్న హామీలను స్వయంగా చంద్రబాబే వినిపించారు. అధికారంలోకి వచ్చాక మద్యం మీద కూడా శ్వేతపత్రం ప్రకటించి, జగన్ ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. జగన్ మద్య నిషేధం తీసుకొస్తామని చెప్పి మోసగించారని, నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారంటూ ఘాటుగానే విమర్శించారు. ఈ క్రమంలో ఇప్పుడు మద్యం అమ్మకాలు పెంచాలి...ఆదాయం సమకూర్చుకోవాలన్న ధోరణిలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మద్యం ధరలు కొంత మేర తగ్గించటం, అమ్మకాల సమయాన్ని రాత్రి 9 నుంచి 10 గంటలకు పొడిగించటం, దాదాపు 4 వేల ప్రయివేటు మద్యం షాపులను ఏర్పాటు చేయటం తాము కనుగొన్న పరిష్కారాలుగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి దేశంలోనే అత్యధికంగా తాగుతున్న పురుషులున్న తెలంగాణా రెండోస్థానంలో ఉండడం సిగ్గుచేటు. ఇప్పుడు ఎపిలో కూడా మద్యం ప్రియులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరే ఛాన్స్ ఉంది. బ్రాండ్ మద్యాన్ని అంతటా అందుబాట్లోకి తేవటమే ఈ కొత్త పాలసీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. మొత్తానికి మద్యం విధానం అన్నది ప్రభుత్వాల మనుగడకు అవసరం. ప్రధాన ఆదాయ వనరుగా మద్య ఆదాయం బలపడింది. అందుకే ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కుటుంబాల స్థితిగతులను పట్టించు కోవడంలేదు. మద్యం దుకాణాలు పరిమిత సంఖ్యలో ఉండడం, వాటిని ప్రభుత్వమే నిర్వహించటం, పరిమిత వేళల్లో పనిచేయడం, డ్రై డే పాటించటం వంటివి మద్యపానంపై నియంత్రణకు దోహదపడతాయి. గుజరాత్ తరవాత బీహార్‌లో ఇప్పుడు మద్య నిషేధం అమలవుతోంది. గతంలో ఉమ్మడి ఎపి రాష్ట్రంలోనూ మద్య నిషేధం అమలయ్యింది. మహిళలు పెద్దఎత్తున ఉద్యమించి మద్యనిషేధాన్ని అమలు చేయించు కున్నారు. కానీ కొన్ని కేసులు చూపి చంద్రబాబు నాయుడు దాని దుంపతెంచాడు. ఇప్పుడేమో తక్కువ ధరకే మద్యం విక్రయాలు జరుగుతాయని ప్రభుత్వం చెబుతోంది. గత ఐదేళ్లుగా అందుబాటులో లేని డిజిటల్ పేమెంట్స్ సైతం చేయవచ్చు. దాంతో నగదు చెల్లింపు సమస్యకు చెక్ పెట్టింది కూటమి ప్రభుత్వం. నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని మద్యం షాపు నిర్వాహకులను హెచ్చరించారు. మద్యం షాపులు గెలుచుకున్న వారు వచ్చే రెండేళ్లు నిర్వహణకు అనుమతి ఉంటుంది.

# ప్రజాపాలనలో రేవంత్ విప్లవం

మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలి అని టీపీసీసీ అధ్యక్షులుగా పిలుపునిచ్చిన రేవంత్‌రెడ్డి మాటను విశ్వసించి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి నీరాజనం పలికారు. డిసెంబర్ 7న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన, గత 300 రోజులుగా పాలనపై తనదైన ముద్ర వేస్తూ, విరామమెరుగక పరిశ్రమిస్తూ, తన లక్ష్యాలకు అనుగుణంగా పాలనలో మార్పులు తెస్తూ... ప్రజాపాలనలో ఒక విప్లవకారుడిలా దూసుకుపోతున్నారు. ఒకటి కాదు రెండు కాదు రోజుకొక కొత్త ఆలోచన.. రోజుకొక కొత్త పథకం.. తెలంగాణలో అత్యంత ప్రాధాన్యం గల నిరుద్యోగ సమస్య ఎలా పరిష్కరించాలి, నాణ్యమైన విద్యను ఎలా అందించాలి, మెరుగైన వైద్యాన్ని ప్రజలకు ఎలా అందుబాటులోకి తేవాలి, ప్రజా సంక్షేమం%-%రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు చేయాలి, రాష్ట్రాన్ని ఆర్థికంగా ఎలా పరిపుష్టి చెయ్యాలి... ఇలా అన్ని రంగాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రేవంత్‌రెడ్డి ఒక విప్లవకారుడిలా దూసుకుపోతున్నారు. తెలంగాణాను మూడు ప్రాంతాలుగా విభజించి ఔటర్ రింగ్ రోడ్డు లోపల అర్బన్ తెలంగాణగా, రీజనల్ రింగ్ రోడ్డు లోపల సబ్ అర్బన్ తెలంగాణగా, రీజనల్ రింగ్ రోడ్ అవతల రూరల్ తెలంగాణగా అభివృద్ధి చేయాలని ప్రణాళికలు చేస్తున్నారు.విప్లవం అంటే లక్ష్యసాధన వైపు వేగంగా వచ్చే మార్పు. అలాంటి మార్పు కోసం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయోగాలు, వేస్తున్న ప్రణాళికలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేసరికి ఖజానా ఖాళీ.. పార్టీ ఇచ్చిన హామీలు చాలా ఉన్నాయి. రేవంత్‌రెడ్డి స్వతహాగా ఒక గొప్ప వ్యూహకర్త. తనకంటూ కొన్ని ఆలోచనలున్నాయి. ఒక పెద్ద మార్పు తేవాలి.. అందుకు తన ప్రయత్నాల్లో ఎక్కడా ఆలస్యం ఉండొద్దు.. ఒక్క పొరపాటు ఉండొద్దు.. ఫైనల్‌గా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి కావాలి, ప్రజలకు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అందాలి. అదే ధ్యాస, అదే శ్వాసగా రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తూనే ప్రగతి భవన్ ఇనుప కంచెలను కూల్చేశారు. నియంత కోటగోడలను బద్దలుకొట్టి ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చేశారు. ప్రజాపాలన అనే నామకరణంతో తొలి రోజునే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం పెట్టి, అధికారులను కేటాయించి, ప్రజల ముంగిటకు పాలన తెచ్చి... తన లక్ష్యం దిశగా అడుగులు వేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలోనే ఒక వికలాంగురాలికి తాను ఎప్పుడో ఇచ్చిన హామీని గుర్తుపెట్టుకొని ఉద్యోగం ఇచ్చారు. అలా మొదలైన




ప్రజాపాలన గత 300 రోజుల నుంచి నిరంతరం ఆ లక్ష్యం దిశగా అడుగులు వేస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లో ప్రధాన ప్రతిపక్ష నేత, ముఖ్యమంత్రిగా అనుభవమున్న కేసీఆర్ సభకు రావాలని విజ్ఞప్తి చేసారు. భేషజాలు లేవు కలిసికట్టుగా పని చేద్దామని ప్రకటించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కేవలం ఓట్ల కోసం కాదని, అవి ప్రజలకు ఇచ్చిన హామీలు కాదు నమ్మకాలు అని రేవంత్‌రెడ్డి ప్రబలంగా నమ్ముతూ ఎవ్వరు అడగక ముందే హామీల అమలుకు శ్రీకారం చుట్టారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని వెంటనే అమలులోకి తెచ్చారు. 5 లక్షల వరకు ఉన్న ఆరోగ్యశ్రీ వైద్య సౌకర్యాన్ని 10 లక్షల రూపాయలకు పెంచారు. 200 యూనిట్ల వరకు ఉన్న ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని వెంటనే అమలు చేశారు. 500 రూపాయలకే దేశంలో ఎక్కడా లేని విధంగా వంటగ్యాస్ సౌకర్యం కలిగించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తుంటే నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసి మోడల్ హౌస్‌లను కూడా ఆవిష్కరించారు. ఇందిరమ్మ కమిటీలకు గైడ్‌లైన్స్ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌లో మరో అభివృద్ధి కేంద్రం ఏర్పాటు కోసం ఇటీవల విదేశీ పర్యటనలో భారీగా పెట్టుబడులు ఆకర్షించి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు పూనుకున్నారు. ఇటు హయత్‌నగర్, అటు పటాన్‌చెరు, అలాగే పాతబస్తీ మీదుగా శంషాబాద్ వరకు మెట్రో విస్తరణతో హైదరాబాద్‌ను మరింత ప్రతిష్ఠాత్మకంగా మార్చే ప్రణాళికలు సిద్ధం చేశారు. అన్నింటినీ మించి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, ఫ్యామిలీ డిజిటల్ కార్డ్స్, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ పాలసీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, హ్యాండ్లూమ్ టెక్నాలజీ యూనివర్సిటీ లాంటి కార్యక్రమాలు గొప్ప ఆలోచనలు. పట్టుదల, మంచి చేయాలన్న తలంపు ఉంటే ఏదైనా చేయొచ్చు అని రేవంత్‌రెడ్డి నిరూపించారు. కేసీఆర్ సీఎంగా 3,500 రోజులలో చేయలేని అనేక పనులను కేవలం 300 రోజులలో రేవంత్‌రెడ్డి చేసి చూపిస్తున్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేసి, 18 వేల కోట్ల రూపాయలు రైతులకు బ్యాంకుల్లో వేయడంతో పాటు, మళ్ళీ రైతులకు రెండు లక్షల రూపాయలు వ్యవసాయ ఋణంగా ఇప్పించి, దేశంలోనే ఆదర్శంగా నిలిచారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు విద్యారంగంలో ఒక అద్భుతమైన కార్యక్రమం, ఒక విద్యారంగ విప్లవం. అలాగే నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి ఒక్క ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాకుండా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా వారిని ఉపాధి రంగం వైపు, ప్రైవేట్ ఉద్యోగాల కల్పన అవకాశాలు కల్పించే ప్రక్రియ ఏర్పాటు చేశారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటులో భాగంగా ప్రధానంగా నగరం ఒక వైపే కాకుండా అన్ని వైపులా విస్తరించాలి, ట్రాఫిక్ సమస్య, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలనే వ్యూహంతో ముందుకు పోతున్నారు. అందుకోసం విదేశాలలో పెట్టుబడుల సభలకు వెళ్లి బడా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి, ఇప్పటికే దాదాపు 86 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేలా పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకున్నారు. చెరువులు, కాలువలు పరిరక్షించాలని, ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలన్న బాధ్యతతో హైడ్రా ఏర్పాటు చేశారు. భారీ వరదలు వచ్చినపుడు హైదరాబాద్ నగరం అల్లాడిపోకుండా భవిష్యత్ తరాలు భద్రతతో ఉండే విధంగా గొప్ప కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. మూసి నదీ ప్రక్షాళన కార్యక్రమం ఒక గొప్ప ముందడుగు. అక్కడ నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తూ, వారిని తరలించి మూసీ పరివాహక ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా హైదరాబాద్‌ను ఒక సురక్షిత, సుందర నగరంగా చేయవచ్చునని ప్రణాళిక చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి'తో లక్షలాది ఎకరాల భూమి అనేక సమస్యలతో గందరగోళ పరిస్థితుల్లో పడిపోయింది. అనేక అవకతవకలు జరిగాయి. దీంతో ధరణి సమస్యల పరిష్కారానికి ఒక మంత్రివర్గ కమిటీ, అధికారుల కమిటీ వేసి గ్రామసభల ద్వారా వెంటనే భూమి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడడానికే ఈ యుద్ధోన్మాదం!

ప్రపంచం అల్లకల్లోలంగా ఉంది. అమెరికా సామ్రాజ్యవాదుల నేతృత్వంలో పాశ్చాత్య సామ్రాజ్యవాదులు బరితెగించి ఫాసిస్టు శక్తులను ఎగదోసి ప్రపంచ యుద్ధానికి కాలు దువ్వుతున్నారు. ప్రపంచ యుద్ధ కారుమేఘాలు దట్టంగా అలముకున్నాయి. సామ్రాజ్యవాదులు ప్రపంచ యుద్ధం ద్వారానే తీవ్రతరమవుతున్న ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడాలనీ ఉవ్విళ్లూరుతున్నారు. ప్రాంతీయ యుద్ధాలను రావణకాష్ఠంలా మండిస్తూ ప్రపంచ శాంతి సుస్థిరతలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నారు. 1991లో సోవియట్ యూనియన్ కూలిపోయి, సామ్రాజ్యవాదంలో సాపేక్షిక స్థిరత్వం ఏర్పడడం వల్ల గ్లోబలైజేషన్ ఒక ముఖ్య పరిణామంగా ముందుకొచ్చింది. సామ్రాజ్యవాదానికి సంబంధించి ఒక రూపమే ప్రపంచీకరణ. రష్యా, చైనా వైఫల్యాల కారణంగా సామ్రాజ్యవాదులు తమకు అనుకూలంగా ఏర్పడిన పరిస్థితులను ఉపయోగించుకుని ఆర్థిక కార్యకలాపాలను విస్తరించుకుంటూనే నయా ఉదారవాద విధానాల ముసుగులో వెనుకబడిన దేశాల మీద, అక్కడి ప్రజల మీద పాశవికమైన దాడులు చేశారు. ఇరాక్, అఫ్ఘనిస్తాన్, లిబియా, యుగొస్లావియా దేశాల మీద యుద్ధాలు ప్రకటించారు. మూడవ ప్రపంచ దేశాధినేతల నివాస భవనాల మీదనే బాంబుల వర్షం కురిపించి, వాటిని ధ్వంసం చేసి వాళ్లను లొంగదీసుకోవాలని, ఆ నాయకులను తరిమి కొట్టి, నిర్బంధించి, ఉరితీయడం వంటి దమనకాండలను కొనసాగించారు. కానీ ఈ దురాక్రమణ చర్యలేవీ వారిని సంక్షోభ సుడిగుండం నుంచి కాపాడలేకపోయాయి. ప్రపంచ ఆర్థిక పరిస్థితి క్రమక్రమంగా మారుతూ వస్తోంది. 2008లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మొదలైన మాంద్యం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. దాని నుంచి ఇంపీరియలిజం బయటపడలేకపోవడం, సంక్షోభం రోజురోజుకూ విస్తరిస్తున్న పరిస్థితుల పూర్వరంగంలో మూడవ ప్రపంచ యుద్ధం సంభవించే దిశలో పరిణామాలు



జరుగుతున్నాయి. అదే ప్రస్తుత పరిస్థితికి సంబంధించిన ప్రధాన లక్షణంసోవియట్ యూనియన్‌ను విచ్ఛిన్నం చేయడమే గాక ఆ యూనియన్‌లోని పలు దేశాలను నాటో మిలిటరీ కూటమిలో చేర్చుకుని రష్యా ఆర్థిక వనరులను కొల్లగొట్టడానికి వీలుగా దానిని పాదాక్రాంతం చేసుకోవడం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు ఉక్రెయిన్‌లో అక్రమంగా ఫాసిస్టు రాజ్యాన్నే నెలకొల్పి, రష్యాపై పాశవిక దురాక్రమణకు పాల్పడ్డారు. రెండు సంవత్సరాలకు పైగా అక్కడ భీకర యుద్ధం కొనసాగుతూనే ఉంది. అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ ఫాసిస్టు పాలకులు గత పది నెలలుగా గాజాలో కొనసాగిస్తున్న హత్యాకాండలో నలభై వేల మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో అత్యధికులు నిరాయుధులైన స్త్రీలు, పిల్లలే. యుద్ధ బాధితులకు అండగా నిలిచిన ఐరాస స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలను కూడా పెద్దయెత్తున మట్టుబెట్టడం కనీవినీ ఎరుగనిది. ఇరాన్‌పై ప్రత్యక్షంగా క్షిపణులతో దాడులు చేస్తూ అది యుద్ధానికి తలపడేలా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదులు చైనాను చుట్టుముట్టి దెబ్బతీయాలని శతవిధాల ప్రయత్నిస్తున్నారు. మిత్ర దేశాలతో సైనిక ఒప్పందాలు చేసుకుని అనేక సైనిక స్థావరాలను నెలకొల్పి విధ్వంసకరమైన మారణాయుధాలు పోగు చేసుకుని టెర్రరిస్టులుగా పేరొందిన ఫాసిస్టు గ్యాంగులను పెంచి పోషిస్తున్నారు. వెనుకబడిన దేశాలను తమ నయా వలసలుగా మార్చుకుని దోపిడీ పీడనలను నిరాటంకంగా కొనసాగించాలనేది వారి వ్యూహం.అమెరికా యుద్ధోన్మాద చర్యలన్నీ కదిలిపోతున్న తమ ఏక ధృవ ప్రపంచ ప్రాబల్యాన్ని కాపాడుకోవడానికే ఉద్దేశించినవి. ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా గణనీయంగా వృద్ధి చెందింది. పాశ్చాత్య దేశాలకు దీటుగా చైనా బలమైన ఆర్థిక శక్తిగా పెంపొందింది. లాటిన్ అమెరికా దేశాలలో వామపక్ష శక్తుల విజయపరంపర కొనసాగుతోంది. మాలి, బుర్కినాఫాసో, నైజర్ మొదలైన ఆఫ్రికా దేశాలలో స్వాతంత్ర్య పోరాటాలు బలోపేతమవుతున్నాయి. రష్యాపై ఆంక్షలు విధించి దానిని ఆర్థికంగా కృంగదీయాలనే ప్రయత్నాలు విఫలమయ్యాయి. యూరప్ ప్రజలు తమ జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవడం కోసం పెద్దయెత్తున సంఘటితపడి వీధుల్లోకి వచ్చి పోరాడుతున్నారు. భారత ప్రజానీకం హిందుత్వ ఫాసిస్టు పాలకుల విధానాలను ప్రతిఘటిస్తున్నారు. చైనా, క్యూబా, వియత్నాం, ఉత్తర కొరియా దేశాలలో ప్రజలు సోషలిస్టు లక్ష్యాలకు పునరంకితమవుతున్నారు. ఒక్క దేశమేమిటి, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు నయా ఉదారవాద విధానాలను తిప్పికొడుతూ పోరాటాలలో సమైక్యమవుతున్నారు. ఈ పరిణామాలన్నీ అమెరికా, యుకె, యూరప్ పాశ్చాత్య సామ్రాజ్యవాదుల ప్రపంచాధిపత్యానికి తీవ్ర అవరోధంగా తయారయ్యాయి. ప్రపంచ శాంతి, సుస్థిరత, సామాజిక న్యాయం, సోషలిజం లక్ష్యాలుగా పెంపొందుతున్న ఈ ఉద్యమాలను నిర్మూలించాలనే పథకంలో భాగంగానే నేడు సామ్రాజ్యవాదులు ప్రపంచ యుద్ధ సన్నాహాలను ముమ్మరం చేస్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుక డీఏల విడుదల!

**-17 శాతం పెరగనున్న మూలవేతనం**

**-ప్రభుత్వ పరిశీలనకు ఆర్థికశాఖ ప్రతిపాదనలు**

ప్రజా స్వేచ్ఛ

**26న జరిగే క్యాబినెట్ భేటీలో నిర్ణయం?**

దీపావళికి ముందే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు శుభవార్త వినబోతున్నారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏ (డియర్‌నెస్ అలవెన్స్/కరువు భత్యం) లను విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఆర్థికశాఖ అధికారులు ప్రభుత్వ పరిశీలనకు పంపారు. ఈ నెల 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగనున్న క్యాబినెట్ సమావేశంలో ఆర్థిక శాఖ మూలవేతన ప్రతిపాదనలపై క్యాబినెట్ ఆమోదముద్ర వేయనుంది. డీఏ విడుదలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే రాష్ట్రంలోని సుమారు 3,00,178 మంది పైచిలుకు ఉద్యోగులకు, 2.88 లక్షల ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్లకు కరువుభత్యం రూపంలో ప్రయోజనం జరుగనుంది. ఐదు డీఏలను విడుదల చేయడం వలన ప్రభుత్వ ఉద్యోగుల మూల వేతనం 17 శాతం పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగుల జీతం నిర్మాణంలో కీలకమైన అంశం డీఏ. నిత్యావసర వస్తువుల ద్రవ్యోల్బణం, పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆరునెలలకు ఒకసారి డీఏను సవరించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం చివరిసారిగా 2023 జూలై 19న డీఏను (2022 జనవరి 1 నుంచి వర్తించేలా) సవరించింది. దీంతో



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

అప్పట్లో ప్రభుత్వ ఉద్యోగుల మూల వేతనం 2.73శాతం పెరిగింది. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల డీఏలో ఎటువంటి సవరణ చేయలేదు. కానీ, కేంద్ర ప్రభుత్వం నిర్ణీత గడువు ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి (జూలై 2022, జనవరి 2023, జూలై 2023, జనవరి 2024)లో ప్రభుత్వ ఉద్యోగుల డీఏను సవరించడంతో ఉద్యోగుల మూల వేతనం 16 శాతం పెరిగింది.

**పెండింగ్‌లో ఐదు డీఏలు..**

రాష్ట్రంలో ఉద్యోగుల ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. 2022 జూలైలో 3.64 శాతం, 2023 జనవరిలో 3.64 శాతం, 2023 జూలైలో 3.64 శాతం, 2024 జనవరిలో 3.64 శాతం, 2024 జూలైలో 2.73 శాతం డీఏ పెరగాల్సి ఉంది. ఈ ఐదు డీఏల విడుదలతో ప్రభుత్వ ఉద్యోగుల మూల వేతనం 17.29 శాతం పెరుగుతుందని ప్రభుత్వ ఉద్యోగులు పేర్కొంటున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత కాలంలో డీఏలను విడుదల చేయని కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఒక కాలానికి 3.64% చొప్పున మొత్తంగా 17.29శాతం డీఏను నష్టపోవడం జరిగింది. ఈ జాప్యం వలన రూ.50వేల రూపాయలు బేసిక్ వేతనంగా ఉన్న ఒక సగటు ప్రభుత్వ ఉద్యోగి నెలకు రూ.7,280 రూపాయలను జనవరి 2024 నుంచి 10 నెలలుగా నష్టపోతూనే ఉన్నారు. దీంతో చిన్న ఉద్యోగి కూడా పెద్ద మొత్తంలో వేతనాన్ని నష్టపోవడం జరుగుతుంది. అయితే ఉద్యోగులకు నిర్ణీత సమయంలో డీఏ ఇవ్వకపోవడానికి ప్రధాన కారణం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా తీయడమేనని ఆర్థికశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

**జేఏసీ ఆధ్వర్యంలో ఇటీవల వినతి**

దసరా కానుకగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ఇవ్వాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వీ లచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు సీఎం సలహాదారుడు వేంరెడ్డి నరేందర్ రెడ్డికి దసరాకు ముందు వినతి పత్రం అందించారు. అలాగే సచివాలయ ఉద్యోగులు తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ (టీఎస్ఎస్ఏ) జనరల్ సెక్రటరీ ప్రేమ్ ఆధ్వర్యంలోనూ నరేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారికి వినతి పత్రం అందించారు.


## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో గ్రామసభ




**ఆలేరు అక్టోబర్ 22: ప్రజా స్వేచ్ఛ**

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. పలు అంశాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వానరాశి సాయిలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి శ్రీనివాస్ అంగన్వాడి టీచర్ జనగాం సుధా రెడ్డి గ్రామపంచాయతీ కారోబార్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగాదెపాక రమేష్ జాతీయ ఉపాధి హామీ పథకం టెక్నికల్ఫీల్డ్ అసిస్టెంట్ మాటూరి మానస గౌడ్, మహిళా సంఘం నాయకురాలు సీస సావిత్రి గ్రామ కిష్టయ్య, మల్లయ్య, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ స్వర్ణలతకి జన్మదిన శుభాకాంక్షలు



ప్రజా స్వేచ్ఛ

డాక్టర్ స్వర్ణలత వడ్డీ రాజు హైకోర్టు అడ్వకేట్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు

## అధ్యక్షులుగా రాగుల నర్సింహులను మరియు జనరల్ సెక్రెటరీగా తరిగొప్పుల ప్రభాకర్ ను ఎన్నుకోబడింది



ప్రజా స్వేచ్ఛ

సిద్దిపేట జిల్లా గెస్ట్ లెక్చరర్ కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులుగా రాగుల నర్సింహులును ఎన్నుకున్నారు ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సంఘం నేతలు నాగేశ్వరరావు నరేష్ ల ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు ఉపాధ్యక్షులుగా ఇందిరా కోశాధికారిగా ఎండి అన్వర్ ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఆంజనేయులు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే నివాసంలో గ్రామ శాఖ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**మునుగోడు అక్టోబర్ 22:ప్రజా స్వేచ్ఛ**

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో మునుగోడు మండల కేంద్రం గుండ్లోరీగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం మహేష్ జన్మదిన వేడుకలు రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,వర్రే సింహాద్రి యాదవ్,గడగోటి నవీన్,బొల్లం శ్రీశైలం,జంగిలి పరశురాం,కట్టకుంట్ల మహేష్,జంగిలి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మీడియా వారికి ప్రెస్ నోట్

ప్రజా స్వేచ్ఛ

EWS రిజర్వేషన్ లు రద్దు చేయకపోతే.. బీసీ లకు బౌషత్ లేదు అని దళిత బహుజన పార్టీ DBP జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు. నేడు పార్టీ కేంద్ర కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశం లో మాట్లాడారు. దేశంలో రెండు శాతం లేని OC కులాల్లోని పేదలు కోసం EWS పేరుతో పార్లమెంట్ లో బీజేపీ. కాంగ్రెస్ NDA. UPA కుట్రలు చేసి ఈ చట్టం చేసారని.. విద్యా. ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్ లు ఖచ్చితంగా అమలు చేస్తున్నారని.. దీని వలన oc ల్లోని కోటీశ్వరులు సైతం EWS సర్టిఫికెట్ లు సమర్పించి అవకాశాలు కొట్టేస్తున్నారని.. అత్యధికముగా మార్కులు వచ్చిన బీసీ. ఎస్సీ. ఎస్టీ లకు ఉద్యోగం రావటం లేదని.. అతి తక్కువ మార్కులు వచ్చిన OC లకు అవకాశాలు తన్నుకు పోతున్నారని.. రిజర్వేషన్ లు ఉన్నా.. ఉపయోగం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇటీవల జరిగిన వివిధ అడ్మిషన్స్ ల్లో.. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వం విభా గా ల్లో జరిగిన రిక్రూట్మెంట్ ల్లో పోలీస్. ఎక్సయిజ్. DSC . తెలంగాణ పబ్లిక్ కమిషన్ గ్రూప్ ల్లో ఉద్యోగాల్లో బీసీ. లకు తీవ్రంగా అన్యాయం



జరిగిందన్నారు. RSS బీజేపీ కేంద్ర సర్కార్ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలు ప్రకారమే కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి డైరెక్షన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి %జుబొా% రిజర్వేషన్ లు అమలు వేగవంతం చేస్తూ.. బీసీ. ఎస్సి. ఎస్టీ ల అవకాశాలు కు తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపణలు చేసారు. EWS మీద గళం వినిపించకుండా మతం మత్తులో ఉంచడానికి బీజేపీ ప్రయత్నం చేస్తున్నారని విమర్శ చేసారు. ఒక పక్క ఎస్సి. ఎస్టీ. బీసీ ల రిజర్వేషన్ ల్లో క్రిమిలేయర్ అమలు చేయాలని సుప్రీం కోర్ట్ తీర్పు లు ఇప్పించటం ద్వారా కూడా అన్యాయం చేసారని ఆందోళన వ్యక్తం చేసారు. రద్దు కోసం బీసీ సామజిక మొత్తం పోరాటం చేయాలని.. బీసీ సంఘాలు మనువాద మాఫియా పాలకులు పైన తిరుగుబాటు కు సిద్ధం కాకపోతే బానిసత్వం తప్పదన్నారు. %జుబొా% వంటి రిజర్వేషన్ లు తమిళనాడు. బీహార్ వంటి రాష్ట్ర లలో అమలు చేయటం లేదని.. తెలంగాణ. ఆంధ్రప్రదేశ్ ల్లోని రేవంత్ రెడ్డి. చంద్రబాబు నాయుడు సర్కార్ లు అమలు చేస్తూ.. బీసీ సమాజానికి విద్రోహం తలపెట్టడం అత్యంత దారుణం అన్నారు. బీజేపీ. కాంగ్రెస్. టీడీపీ ల్లోని బీసీ మంత్రులు. ఎంపీ. మ్మెల్యే లు ఎందుకు నోరుమెదపటం లేదని కృష్ణ స్వరూప్ ప్రశ్నించారు. ప్రభుత్వ అధిపతులకు బీసీ ప్రజా ప్రతినిధులు పాలేరు తనం చేయకుండా.. బీసీ ల పక్షం గళం వినిపించాలని పిలుపు ఇచ్చారు.

## జీవో 29 ని రద్దు చేయాలని గ్రూపు వన్ పరీక్ష రాస్తున్న విద్యార్థిని





**-బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకురాలు**

**-న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య గారి డిమాండ్ !**

ప్రజా స్వేచ్ఛ

మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలంటూ కొన్ని రోజులుగా సాగుతున్న ఆందోళనలు నిరసనల నేపథ్యంలో గ్రూప్ వన్ మెయిన్స్ సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. సోమవారం మధ్యాహ్నం వరకు కూడా పరీక్షల విషయంలో సుప్రీంకోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో నన్న చర్చ నడిచినా ఈ అంశంలో జోక్యం చేసుకోబోమంటూ సుప్రీంకోర్టు తేల్చి చెప్పినది. అయితే ఫలితాలు వచ్చే లోపు హైకోర్టులో విచారణ పూర్తి చేయాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఆందోళనకు ముఖ్య కారణమైన జీవో 29 అంశంపై హైకోర్టు ఏం తేల్చుతుందన్నది కీలకంగా మారినది. ఇక అభ్యర్థుల్లో 95 శాతం పైగా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారని అధికారులు పేర్కొనగా 72.4% మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరవడం జరిగినది. ఈ ఆందోళన మధ్య 27.6% మంది అభ్యర్థులు హాజరు కాలేకపోయారు. మరోవైపు గ్రూప్ వన్ మెయిన్స్ అభ్యర్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సీఎం రేవంత్ రెడ్డి గారు కోరినప్పటికీ గత కొన్ని రోజులుగా జరిగిన ఆందోళన వల్ల విద్యార్థులు చాలా అప్సెట్ అయినారు ఈ అంశాలను గ్రహించి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ 29 జీవో ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీలకు చాలా అన్యాయం జరుగుతుంది కావున ఈ జీవో ను రద్దు చేయాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు న్యాయవాది గ్రూప్ వన్ పరీక్ష రాస్తున్న విద్యార్థిని శ్రీమతి పేరం అలేఖ్య గారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర నాయకురాలు కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి గారు, తరిగొప్పుల లక్ష్మీ మహేందర్ గారు, బాలమణి గారు పాల్గొన్నారు

# మహాలయ పక్షాలు ఎందుకు పెట్టా

ప్రజా స్వేచ్ఛ

సెప్టెంబర్ 18 బుధవారం నుండి మహాలయపక్షాలు ప్రారంభం సందర్భంగా... మరణించిన తల్లి/తండ్రి తిథినాడు పుత్రుడు తద్దినం పెట్టడం హిందూ సాంప్రదాయంలో అనాది నుంచి వస్తున్న ఆచారం. పితృతిథినాడు పుత్రుడు తన తండ్రి, తాత, ముత్తాతలను /తల్లి నానమ్మ బామ్మలను తలచుకుని పితృయ్ఙ్నన్ని నిర్వహి స్తాడు. మరి పుత్రులు లేనివారి సంగతి ఏమిటి? వారి గతి అథోగ తేనా? అంటే.. 'కాదు' అంటు-ంది శాస్త్రం. మన కుటు-ంబాలలో ఏ కారణం చేతనో పెళ్లికాని సోదర, సోద రీలు మరణించి ఉండవచ్చు. లేదా.. పెళ్లయినా సంతానం కలుగని దంపతులు మరణించి ఉండవచ్చు. లేదా ప్రమాదాల్లో మరణిం చిన చిన్నపిల్లలు ఉండవచ్చు. లేదా యుద్ధాలలో కానీ, శిక్షల ద్వారా కానీ, ఆత్మహత్యల ద్వారా కానీ, ప్రకృతి వైపరీత్యాల (వరదలు, భూకంపాలు) ద్వారా కానీ గుర్తు తెలియక మరణించి ఉండవచ్చు. అటు-వంటివారందరికి కూడా తిలోదకాలిచ్చి వారిని ఊర్ధ్వలోకా లకు పంపడం కోసం ఈ 'మహాలయ పక్షాలు' నిర్దేశించబడ్డాయి. పితృతిథి నాడు మూడు తరాలవారికి (తండ్రి, తాత,ముత్తాత/తల్లి, నానమ్మ, తాతమ్మ) మాత్రమే తిలోదకాలతో, పిండ ప్రదానం యివ్వబడుతుంది. కానీ ఈ 'మహాలయ పక్షాలు' పదునైదు రోజులు మన వంశంలో మరణించిన వారందరికీ మాత్రమేకాక, పుత్రులు లేని గురువులకు (గురువు కూడా తండ్రితో సమానం) స్నేహితులకు కూడా తిలోదకాలతో, పిండప్రదానం ఇచ్చే అర్హత, అధికారం మనకు ఉంది. దీనినే 'సర్వ కారుణ్య తర్పణ విధి' అంటారు. ఏ కారణం చేతనైనా తద్దినం పెట్టలేని పరిస్థితి ఏర్పడి, తద్దినం పెట్టకపోతే.., ఆ తద్దినం పెట్టని దోషం 'మహాలయం' పెట్టడం వలన పోతుంది. మహాలయ పక్షాలు పదునైదు రోజులు మన పితృదేవ తలు 'మా వారసుడు పితృయ్ఙ్ఞం చేయకపోతాడా.., మా ఆకలి తీర్చకపోతాడా' అనే ఆశతో మన ఇంటిని ఆవహించి ఉంటారు. పితృయ్ఙ్ఞం చేసిన వారసునికి సకల ఐశ్వర్యాలు కలగాలనీ%ొా% పిల్లపాపలతో ఆనందంగా ఉండాలనీ దీవిస్తారు. పితృయ్ఙ్ఞం చేయ ని వారసుని వంశం.. నిర్వంశం కావాలని శపించి కోపంగా వెళ్ళిపో తారు. వంశం నిర్వంశం కావడం అంటే%ొా% సంతానం కలుగకపో వ డమే కదా. సంతానంలేనివారిగతి ఎలా ఉంటుందో తెలుసుకున్నా ం కదా. అందుచేత తప్పకుండా 'మహాలయ పక్షాలు' పెట్టి తీరాలి.

**-పితృదేవతలు అంటే ఎవరు?**

పితృదేవతలు అంటే గతించిన మన పితరులు కాదు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

మనందరి (జీవు) రాకపోకలను, వారి గతులను సమర్థవంతంగా నిర్వహించే దేవతా వ్యవస్థ పితృదేవతా వ్యవస్థ. వసువులు, రుద్రులు, ఆదిత్యులు.. మొదలుగా గల దేవతలను పితృదేవతలు అంటారు. కర్మ క్షయం కాని జీవుడు మరణించిన తరువాత పుడతాడు అనేది నిజం. కానీ వెంటనే అని ఖచ్చితంగా చెప్పలేము. ఒక లెక్క ప్రకారం పునర్జన్మకు 300 సంవత్సరాలు పడుతుంది. వెంటనే పుట్టిన సందర్భాలు కూడా లేకపోలేదు. అది ఆ జీవుని సంకల్ప బలం, తనకి గల ప్రారబ్ధ ఆగామి, సంచితం అనే కర్మలపైన ఆధారపడి ఉంటుది. ఒకవేళ వెంటనే పుట్టినాసరే మనం చేసే పితృకర్మల ఫలితం వారికి అందుతుంది. వారు ఏ రూపంలో పుట్టినా సరే మనం పెట్టినది వారికి ఏది ఆహారమో ఆ రూపంలో అందుతుంది. ఇలా చేయడానికి ఒక వ్యవస్థని పితృదేవతలు ఏర్పాటు-చేసేరు. ఉదాహరణకు.. ఆ జీవుడు ఆవుగా పుడితే గడ్డి మొదలైన రూపంగా మారి మనం పెట్టిన ఆహారం అందుతుంది. వారిని ఉద్దేశించి అలా చేసినందుకు పితృదేవతలు కూడా సంతోషించి మనకి మంచి కలుగజేస్తారు. ఒకవేళ గతించినవారు ముక్తిని పొంది లేదా ఉత్తమ గతులలో ఉండి మనం చేసినవి అవసరంలేని స్థితిలో ఉంటే మనం చేసిన పితృకర్మల ఫలితం మనకే మన కోరికలు తీరేవిధంగా వస్తుంది. ఉదాహరణకు మనం మనీ ఆర్డరు చేసిన అడ్రసులో ఎవరూ లేకపోతే మనకే తిరిగి వస్తుంది కదా. కానీ గతించిన వారి స్థితి మనకు తెలియదు కనుక మనం జీవించి ఉన్నంత కాలం పితృకర్మలు చేయవలసినదే.

ఈ జన్మతో బంధం తెంచుకున్న జీవన్ముక్తులకి తప్ప మిగతావారికి గతించిన తరువాత కూడా తన పూర్వీకులతోనూ, తన తరువాతి తరం వారితోనూ సంబంధం ఉంటు-ంది. మనం పెట్టే ఆహారం స్వీకరిస్తారు. సంప్రదాయ బద్ధంగా పెళ్ళి జరుగనప్పుదు ఇరువైపుల పితరులు (ముందు తరాలు, తరువాతి తరాలు) అధోగతి చెందుతారన్నది నిజం. వారు వ్యక్తిగతంగా పుణ్యచరిత్రులైనప్పటికీ ఈ బాధ తప్పదు. అందుకే మనవారు పెళ్ళిళ్ళలో సంప్రదాయానికి అంత విలువనిస్తారు. గతించిన వారి పుణ్య సాంద్రత మరీ ఎక్కువగా ఉంటే ఏ మహర్షి వలననో ఉత్తమగతులు మళ్ళీ పొందే అవకాశం ఉంది కానీ ఖచ్ఛితంగా చెప్పలేము. అందుకే ఇదివరకు ఎవరైనా సంప్రదాయానికి విరుద్ధంగా పెళ్ళి చేసుకుంటే వారితో తల్లిదండ్రులు, బంధువులు సంబంధాన్ని త్రెంచుకునేవాళ్ళు. అది అభిమానం లేక కాదు. వారు, వారి పితరులు అధోగతిపాలు

కాకూడదని మనసులో బాధపడ్డా అలా చేసేవాళ్ళు. ఆ పైన పిల్లలు కలిగి, వారు పితృకర్మలు సరిగా చేస్తే పున్నామ నరక బాధలు తప్పుతాయనేది వాస్తవం. అందుకే మనవారు వంశం కొనసాగాలని అనుకునేవారు. కానీ మన ప్రయత్న లోపం లేకుండా సంతానం కలగనప్పుడు అంతగా విచారించనక్కర్లేదు. దానికి ప్రత్యామ్నాయంగా%ొా% దేవతల కళ్యాణాలు, మరికొన్ని వ్రతాలు ఉన్నాయి. వాటిని ఆచరించడం వలన ఇదివరకు జన్మలలో చేసిన ఏ పాపం వలన పిల్లలు లేరో ఆ పాపాలని నాశనం చేసి, వారిని, వారి పితరులను కూడా తరింపజేసుకోవచ్చు. తద్దినాలు పెట్టడము మానేస్తున్నారు ఈ మధ్యన చాలామంది. బ్రాహ్మణులు దొరకడము లేదు అని, ఎక్కువ దక్షిణ అడుగుతున్నారు అని, సమయము లేదు అని, మడితో చేసేవాళ్ళు లేరు అని, వంటవాళ్ళు దొరకడము లేదు అని, ఖర్చు ఎక్కువ అవుతుందని%ొా%. ఇలా రకరకాల కారణాలతో తద్దినాలు పెట్టడం మానేస్తున్నారు. ఇది తప్పు. వంశాభివృద్ధి జరగదు. ఇది నిజము. పిల్లలు పుట్టరు, పుట్టినా ఆడపిల్లలే పుడతారు. మగపిల్లలు పుట్టరు. ఇది నిజము. నమ్మండి. అందరికీ చెప్పండి. వంశములను కాపాడండి.

సర్వేజనా సుఖినోభవంతు ??

ఇట్లు

**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

# స్థానిక ఎన్నికల్లో 50శాతం ముదిరాజులకు కేటాయించాలి

## -కర్రోల్ల హనుమంత్ ముదిరాజ్



చిలిపిచేడ్, అక్టోబర్ 22 ప్రజా స్వేచ్ఛ

స్థానిక ఎన్నికలలో 50 శాతం వరకు ముదిరాజులే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కర్రోల్ల హనుమంత్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యాకులు బిసి వర్గమేనని అందులో 70 శాతానికి పైగా గంగపుత్రులు (ముదిరాజులు) ఉన్నారని, రాబోయే స్థానిక ఎన్నికల నిర్వహణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కులాల జనగణనను చేపట్టిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలను జరుపుతామని ప్రకటించినందున ఈ స్థానిక ఎన్నికల్లో అయినా జనగణనన ప్రాతిపదికన అధిక సంఖ్యాకులైన ముదిరాజులకు రాష్ట్రంలో జరిగే ఎన్నికలకు 50శాతానికి పైగా ముదిరాజ్ కులానికి రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సంవత్సరికం లో పాల్గొన్న నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు.



ప్రజా స్వేచ్ఛ గంభీరావుపేట

ఈరోజు గంభీరావుపేట మండలంలోని శ్రీగాధ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాణిక్యరావ్ గారి సతీమణి సంవత్సరికం లో నస్కాబ్ మరియు కరీంనగర్ జిల్లా సహకార సంఘాల చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్రావు బాపుగారు హాజరై శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపా గారిగౌడ్ వెంకటస్వామి గౌడ్ సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు సముద్రాలింగాపూర్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మరి రాజారాం గోగు లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలిసిన మండలాధ్యక్షుడు



మునుగోడు అక్టోబర్ 22: ప్రజా స్వేచ్ఛ

మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తూ నియోజకవర్గ కేంద్రానికి కోట్ల రూపాయల నిధులతో బీటీ రోడ్లు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు చేయించి నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసిన మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు. రానున్న మంత్రివర్గ విస్తరణలో ఆయనకు మంత్రి పదవి వరించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని మునుగోడు మండలం కాంగ్రెస్ పార్టీ తరపున రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు.





## -పలువురి నుండి సర్వత్ర హర్షం వ్యక్తం.!!

తిరుమలాయపాలెం అక్టోబర్ 22 ప్రజా స్వేచ్ఛ

తిరుమలాయపాలెం మండలం బచ్చోడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గుంతేటి వసంతరావు, రేగల్ల ప్రసాద్ ఇద్దరి ఉపాధ్యాయులకు ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు దక్కింది. హైదారాబాద్ బిర్లా ఆడిటోరియంలో నిన్న రాత్రి సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటి చైర్మెన్ డాక్టర్ కమల మనోహర్, స్కై లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ నరేందర్ స్వామి ల చేతులమీదుగా ఇద్దరు ఉపాధ్యాయులు అవార్డును అందుకున్నారు. అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు గుంతేటి వసంతరావు, రేగల్ల ప్రసాద్ ఇద్దరు విద్యార్థులను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులలో సృజనాత్మకత ఆలోచనలు వెలికి తీసి వారు ఉన్నత స్థానానికి ఎదిగేలా సిద్ధం చేశారు. పాఠశాల సమయంలోనే కాకుండా అదనపు సమయంలో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులలో నైపుణ్యాలు విలువలను సామర్థ్యాలను పెంపొందించేందుకు విశేష కృషి చేశారు.గుంతేటి వసంతరావు, రేగల్ల ప్రసాద్ లాంటి నిస్వార్థ సేవకులకు రాష్ట్ర స్థాయి రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు దక్కడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. వారికి మరెన్నో అవార్డులు కూడా రావాలని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు, మిత్రులు ఆకాంక్షిస్తున్నారు.

# ఎమ్మెల్యే నివాసంలో గ్రామ శాఖ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



మునుగోడు అక్టోబర్ 22:ప్రజా స్వేచ్ఛ

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో మునుగోడు మండల కేంద్రం గుండ్లోరిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం మహేష్ జన్మదిన వేడుకలు రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,వర్రే సింహాద్రి యాదవ్,గడగోటి నవీన్,బొల్లం శ్రీశైలం,జంగిలి పరశురాం,కట్టకుంట్ల మహేష్,జంగిలి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన టీవీవిపి జేఏసీ

హైదరాబాద్ అక్టోబర్ 22: ప్రజా స్వేచ్ఛ

టి వి వి పీ జేఏసీ ఆధ్వర్యంలో చైర్మన్ డా.వినయ్ కుమార్, కన్వీనర్ పాండు పిలుపు మేరకు కోర్ కమిటీ సభ్యులు కమిషనర్ సహకారంతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని ఆరోగ్య శ్రీ ట్రస్ట్ భవన్ లో కలవడం జరిగింది. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు వైద్య విధాన పరిషత్ స్థానంలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు చేసి, ఉద్యోగులకు 010 ద్వారా వేతనాలు ఇచ్చే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, నూతనంగా ఏర్పాటు చేస్తున్న హాస్పిటల్స్ కు హేతు బద్ధంగా సిబ్బందిని (రెస్ట్రక్చర్) మంజూరు



చేయాలని కోరడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించి ఈ రోజు జరుగనున్న సమీక్షా సమావేశంలో చర్చించి మన డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి వి వి పీ జె ఏ సి సలహా దారు యూనుస్, కో చైర్మన్లు మరియమ్మ, సత్యనారాయణ రెడ్డి, ఆదిలక్ష్మి, కో కన్వీనర్లు శైలజ, క్రిస్టఫర్, వీరష్, డేవిడ్, నరసింహారెడ్డి, పరబ్ కుమార్, బైరపాక శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, సంధ్య, దుర్గం శ్రీనివాస్, రఫిక్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి అక్టోబర్ 22, ప్రజా స్వేచ్ఛ/**
ఆల్విన్ కాలనీ124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రయ నగర్ కాలనీలో పదిహేడు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, జగదీష్, నాగభూషణం, మల్లేష్, సంతోష్ బిరాదర్, భూమి, నాగేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి మండలంలో ఘనంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారి జన్మదిన వేడుకలు.





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22 ప్రజా స్వేచ్ఛ/**
కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పుట్టినరోజు వేడుకలు బాచుపల్లి మండలంలో ఘనంగా జరిగాయి.

**డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద...**
బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద లబ్ధిదారులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, అశోక్ కుమార్, రవీందర్ బాబు, జయ రాజు, మోహన్, అశోక్ రావు, స్వామి



తదితరులు పాల్గొన్నారు.

**ప్రగతి నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో....**
ప్రగతి నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థిని, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ బిఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి, నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ నీరుడు యాదగిరి, కేసిఆర్ వీరాభిమాన సంఘం అధ్యక్షుడు జలగం చంద్రయ్య, మైనారిటీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ సలీం పాషా, 23వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంకురి కురుమూర్తి తదితరులు పాల్గొనడం జరిగింది.

## హిందూ ప్రజల పట్ల, సంస్థల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వేషభావనతో ఉన్నారు.

**-మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీది ఒకటే కల్చర్.**
**-కాంగ్రెస్ ప్రభుత్వంలో మత విద్వేషాలు సృష్టించే వారిని ఏనాడు నియంత్రించలేదు.**



**హైదరాబాద్ అక్టోబర్ 22, ప్రజా స్వేచ్ఛ/**
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మతోన్మాదులకు షెల్టర్ ఇస్తూ వారిని పెంచి పోషిస్తున్నా నియంత్రించే ప్రయత్నం చేయలేదు. హిందూ ఆలయాలపై దాడులకు పాల్పడిన విషయంలో ప్రశ్నిస్తున్న వారిపై సంఘవిద్రోహశక్తులుగా, మతోన్మాదులుగా, దుర్మార్గులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులను మార్చాలన్నా కూడా మత కలహాలు సృష్టించిన పార్టీ కాంగ్రెస్. 1978లో రమీజా బీ హత్య కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో హైదరాబాద్ నగరంలో మత కలహాలు చెలరేగాయి. హైదరాబాద్‌లో మంటలు రేగి, అల్లర్లు జరిగాయి. వందల మంది ప్రాణాలు పోయాయి. 1982-83 సంవత్సర కాలంలోనూ కాంగ్రెస్ పార్టీ మత కలహాలు సృష్టించి వందల మందిని బలిపెట్టింది. వారి శవాలమీద రాజకీయం చేసింది. 2014 కు ముందు ప్రపంచ వ్యాప్తంగా సిరియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్, భారత్.. ఇలా అనేక చోట్ల టెర్రరిస్టులు జిహాదీల పేరిట రక్తాన్ని ఏరులుగా పారించారు. జమ్ము కశ్మీర్ లో భారత సైనికుల మీద రాళ్ల వర్షం కురిసినప్పుడు, సైన్యం ట్రక్కుల మీద బాంబులు పేలినప్పుడు ఆ మారణహోమాన్ని చూసి ప్రజలు ఏడ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చాలాచోట్ల ఉన్మాదంతో జిహాదీ పేరుతో బాంబు దాడులకు పాల్పడిన ఘటనలు చాలా ఉన్నాయి. 2002 నవంబర్ 21వ తేదీన దిల్‌షుక్‌నగర్‌లోని సాయిబాబ దేవాలయం వద్ద పేలుడు సంభవించింది. 2004 నవంబర్ 1న సరూర్‌నగర్ దగ్గర కాలేజీ బస్సు కింద బాంబు పేలి, ప్రజలు గాయపడ్డారు. 2004 నవంబర్ 12న జామే ఉస్మానియా సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కన బాంబు పేలుడు సంఘటన చోటు చేసుకుంది. 2007 మే 18న పాతబస్తీ మక్కా మసీదులో బాంబులు పేలి 14 మంది చనిపోయిన్రు. చాలా మంది గాయపడ్డరు. 2007 ఆగస్టు 25వ తేదీన లుంబినీ పార్కు, కోఠీలోని గోకుల్ చాట్‌ల్లో సంభవించిన పేలుళ్లలో 42 మంది మరణించారు. వందల మంది గాయాలపాలయ్యిన్రు. 2002 నవంబర్ 21వ తేదీన దిల్‌షుక్‌నగర్‌లోని సాయిబాబ దేవాలయం వద్ద పేలుడు సంభవించింది. తెలంగాణలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ హయాంలో మత కలహాలతో జరిగిన దాడుల్లో వందల మంది చనిపోయారు. అలాంటి భయానక పరిస్థితుల తర్వాత ఏ షాపుకెళ్లినా, జనసమర్థంగా ఉన్న ప్రాంతాలకు మెటల్ డిటెక్టర్లు లేకుంటే అక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమాయక ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ, సమాజాన్ని అస్థిరపర్చే టెర్రరిస్టులమీద ఉక్కుపాదం మోపిన్రు జమ్ము కశ్మీర్ వైపు పరాయి దేశం కన్నెత్తి చూడకుండా, ప్రశాంతత నెలకొల్పిన ప్రభుత్వం బిజెపి, టెర్రరిస్టులపై ఉక్కు సంకల్పంతో ఉక్కుపాదం మోపిన నాయకుడు నరేంద్ర మోదీ గారు.కాంగ్రెస్ పార్టీ కేవలం ఓట్ల రాజకీయం కోసం.. మత కలహాలు సృష్టించే వారిని పట్టుకోలేక, నియంత్రించే దమ్ములేక, దాడులకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపిన వారిపై హత్యా కేసులు పెట్టించి, బిజెపి నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గం. ఇటువంటి వైఖరి తగదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలి. తెలంగాణలో స్లీపర్ సెల్స్ ఉన్నాయని, టెర్రిస్టులకు అడ్డాగా మారిందని, రోహింగ్యాలు అక్రమంగా వలస వస్తున్నారని కేంద్ర ఏజెన్సీలు హెచ్చరించినా రాష్ట్ర ప్రభుత్వం అక్రమ చొరబాటుదారులను నివారించలేదు. ఇతర రాష్ట్రాల నుంచి పోలీసులు తెలంగాణకు వచ్చి టెర్రిస్టులను పట్టుకున్న ఘటనలు ఉన్నాయి. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంపై దాడి ఘటన తర్వాత హిందూ ప్రజానీకం ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని, సంప్రదాయాన్ని కించపర్చే ప్రసంగాలు చేస్తున్నది ఎవరో తేలిపోయింది. హిందూ సమాజంపై ద్వేషాన్ని, విషాన్ని కక్కుతూ, ప్రజల్లో ద్వేషభావాన్ని రెచ్చగొట్టే దుర్మార్గమైన వ్యక్తులను కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో సంఘవిద్రోహ శక్తుల కుట్రలను నిగ్గు తేల్చాలి.ఒవంత్ రెడ్డి ప్రభుత్వం హిందూ ప్రజల ఆత్మగౌరవాన్ని, విశ్వాసాన్ని కాపాడటంలో విఫలమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఎంఐఎం పార్టీ మెప్పు కోసం, ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే పనిచేస్తున్నరు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం, సమాజ హితం కోసం పనిచేయాలని హెచ్చరిస్తున్నాం.రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్నందునే భారతీయ జనతా పార్టీ పోరాడుతున్నది. అన్ని మతాలను సమానంగా చూసే దేశం భారతదేశం బాంబు బ్లాస్టులను, దుర్మార్గపు హత్యలను, రక్తపాతాన్ని ఏ మతపెద్దలూ హర్షించరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి.బిజెపి నాయకులు, కార్యకర్తల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే అరెస్టు చేసిన వారిని విడుదల చేయడంతో పాటు కేసులను విత్ డ్రా చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. బిజెపి నాయకుల ఇండ్లలోకి వెళ్లి పోలీసులు వేధించాలని చూస్తే సహించేది లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల హక్కులను ఉల్లంఘించి, ప్రజాస్వామ్యాన్ని హరించి, ప్రతిపక్షాలను అణిచివేయాలనే ప్రయత్నం చేశారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టులతో అణచివేయాలనుకోవడం దుర్మార్గ చర్య అని అన్నారు.

## చేతి వృత్తిదారులకు 50% సబ్సిడీతో రుణాలు ఇవ్వాలి.

**-50 సంవత్సరాలు నిండిన చేతివృత్తి దారులకు పేదల పథకాన్ని అమలు చేయాలి.**




**హైదరాబాద్ అక్టోబర్ 22, ప్రజా స్వేచ్ఛ/**
రాష్ట్ర జనాభాల 30 శాతం ఉన్న చేతి వృత్తిదారులకుబీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఐదు లక్షల రూపాయలు తగ్గకుండా 50% సబ్సిడీతో సొంత పూచికత్తుపై రుణాలు ఇవ్వాలని. 50 సంవత్సరాలు నిండిన చేతివృత్తి దారులకు పేదల పెన్షన్ పథకంద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తుదారులకు రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించి ఉప ప్రణాళిక ద్వారా నిధులు ఖర్చు చేయాలని డిమాండ్ తో ఆంధ్ర ప్రదేశ్ చేతివృత్తిదారుల సమాఖ్య నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా బీసీ సహకార కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం సూపర్డెంట్. గోవర్ధన్ గారికి డిమాండ్స్ కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేతివృత్తుదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా సమితి సభ్యులు కే రంగస్వామి కే రాఘవేంద్ర. బాల నరసింహులు. తెలిపారు ఈ సందర్భంగాపై నాయకులు మాట్లాడుతూ. ఆంధ్ర రాష్ట్ర జనాభాలో 30% ఉన్న 28 రకాల పైగా ప్రజలు ఎంతో నైపుణ్యంతో సమాజానికి తమ చేతి వృత్తుల తో పనులు చేసుకుంటూ జీవితం గడుపుతున్నారని సేవల అందిస్తున్నప్పటికీ ఆర్థికంగా అని ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు.వైయస్సార్ పి ప్రభుత్వంలో చేతి వృత్తి పనులకు తగిన సహాయం చేస్తామని గొప్పలు చెబుతూ 56 కార్పొరేషన్ చైర్మన్ లను నియమించి ఒక్క రూపాయి కూడా చేతివృత్తులు దారులకు నిధులు కేటాయించకపోవడం దారుణమని అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ వాగ్దానంతో పేదలను చేతి వృత్తిదారులకు ఆదుకుంటామని నాలునెలలు గడుస్తున్నప్పటికీ ఏమాత్రం కార్యాచరణ అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వము చేతి వృత్తుదారుల ఆదుకునేందుకు పై డిమాండ్లను అమలు చేయాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తుదారుల సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్మించేందుకు సన్నద్ధమవుతున్నామని పై నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా నాయకులు ఎం వెంకటేశ్వర్లు పి. నాగరాజు. ఎం బాలకృష్ణ ఎం శ్రీకాంత్.పి రంగస్వామి ఎం వెంకటేశ్వర్లు ఎం. సుబ్బరాయుడు. బి. పవన్ కుమార్. నరసింహం. సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ సరస్వతి విద్యా మందిర్ అభివృద్ధికి సాహితీ కలివేముల చిరు కానుక

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22,( ప్రజా స్వేచ్ఛ/**
బీజేపీ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మియాపూర్ నివాసితులు కలివేముల మనోహర్ కుమార్తె సాహితీ తన జన్మదిన సందర్భంగా వరుసగా 9వ సంవత్సరం దుండిగల్ శిశు మందిర పాఠశాలకు అభివృద్ధికి తన యొక్క ఒక నెల వేతనంను రూ.50000.00 ( ఏబది వేల రూ.) సరస్వతీ విద్యాపీఠం దుండిగల్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమన్నారాయణ కి సాహితీ కలివేముల అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ప్రధాన కార్యదర్శి మహేష్ ,యాదగిరి కలివేముల, మహాలక్ష్మి ,,మంజుల,మనోహర్ కలివేముల పాల్గొన్నారు.



# ప్రార్థించే పెదవులకన్నా... సహాయం చేసే చేతులు మిన్నా...!!





### -అక్షర సత్యం చేస్తున్న మన్నే సాయి చరణ్




మెదక్ జిల్లా( ( ప్రజా స్వేచ్ఛ/ ) మెదక్ జిల్లాలోని ప్రార్థించే పెదవులకన్నా... సహాయం చేసే చేతులు మిన్నా అన్న పదానికి అక్షర సత్యం చేస్తున్నాడు... డబ్బు అనేది చాలా మందికి ఉండొచ్చు. కానీ సంపాదించిన ధనాన్ని దానం చేసే గుణం కొందరికే ఉంటుంది. మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగాయపేట గ్రామానికి చెందిన మన్నే సాయి చరణ్... కొల్చారం మండలంలో ఏ నోట విన్నా అతని పేరే వినిపిస్తుంది... ఇటీవల కాలంలో రాజకీయ, కుల మత, వర్గ భేదాలు లేకుండా చనిపోయిన కుటుంబాలకు, దివ్యాంగులకు, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థికసాయం చేస్తూ మానవత్వన్ని చాటుకుంటున్నాడు. ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ఆపన్నాహస్తం అందించి ఆదుకుంటూ సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. అంతే కాకుండా మత సామరస్యాన్ని పెంపొందించేలా పండగ ఉత్సవాలకు, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు, వినాయక మండపాలకు , ఆర్థిక సాయం చేసి నిండు మనస్సుని చాటుకున్నాడు. మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగాయిపేటలో ఎమ్మెస్సార్ యువసేన సమితిని ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. భవానీ నవరాత్రుల పురస్కరించుకుని రంగంపెట నవరాత్రులు పూజలు అమ్మవారి మండపం కొరకు ఉత్సవ కమిటీ సభ్యులకు 50వేల రూపాయలు అందజేశారు. అప్పాజీ పల్లి గ్రామంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలకు 25వేల రూపాయలు, పోతంశెట్టి పల్లి గ్రామంలో దుర్గ భవాని ఉత్సవాలకు 30 వేల రూపాయలు, దేవుని వెంకటాపూర్లో దుర్గ భవాని సంబరాలకు 20వేల రూపాయలు అందజేశారు. అలాగే రంగంపేటలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు 1 లక్షా 11 వేల ఒక వంద 11 రూపాయల విరాళం ప్రకటించారు. 23 సంవత్సరాల యువకుడు రాజకీయరంగంలో అన్ని వర్గాలతో కలుపుకొని పోతున్నాడు. నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తో పాటు మండలంలో ముఖ్య రాజకీయ నాయకులతో కలుపుకొని పోతున్నాడు. సంపాదించిన డబ్బును ఈ విధంగా ఖర్చు చేయడం వెనుక అతని ఆంతర్యం ఏమిటో అర్థం కాక ప్రత్యర్థులు అతని పై కుట్రలు పన్నుతున్నారని అతని అభిప్రాయం.

# తొర్రూరు లో పట్టపగలే యధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా.



-పారుతున్న నీళ్లలో ఆకేరు వాగు నుండి ఇసుక తొడుతున్న దృశ్యం.



-తొర్రూరు పట్టణ కేంద్రంలో అన్లోడ్ చేస్తున్న దృశ్యం...

**-ఇసుక రవాణా జరుగుతుందని సమాచారమిచ్చినా స్పందించని రెవెన్యూ అధికారులు.**

**-మేం వెళ్తే కనిపించడం లేదని దాటవేస్తున్న రెవెన్యూ అధికారులు.**

**-ఇసుక రవాణా పై అధికారుల తీరు మారేది ఎప్పుడు...? ఇసుక రవాణా ఆగేది ఎన్నడు...?**

**-ఇసుక రవాణా పై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న స్థానిక ప్రజలు.**

**-అధికారులు అధికార పార్టీ నాయకుల అండదండలతోనే ఇసుక రవాణా జరుగుతుందని ప్రజల ఆరోపణ.**

తొర్రూరు అక్టోబర్ 22 ప్రజా స్వేచ్ఛ/ మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఇసుకను అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా పట్టపగలే యదేచ్ఛగా రవాణా చేస్తూ అక్రమ సంపాదనను పోగు చేసుకుంటున్నారు. రెవిన్యూ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదని తొర్రూరు మండల పట్టణ పరిధిలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎవరైనా అధికారులకు సమాచారం అందించిన వెంటనే అక్రమ ఇసుక రవాణా చేసే అక్రమార్కులకు అధికారులే ఫోన్ చేసి మేము వస్తున్నాము అని సమాచారం అందిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎన్నిసార్లు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించిన స్పందించిన దాఖలాలు లేకపోవడంతో వారికి అనుసరణలోనే ఇసుక రవాణా జరుగుతుందని పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రవాణా పై ఉక్కు పాదం మోపాలని ఒక వైపు చెబుతున్న అధికారుల తీరు మాత్రం" కంచ చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై రెవిన్యూ అధికారులని వివరణ అడిగితే ఎలాంటి అనుమతులు లేవని చెప్పుకు రావడం విడ్డూరంగా ఉంది. అక్రమ ఇసుక రవాణా చేసే టాక్టర్లకు నెంబర్ ప్లేట్లు కూడా లేకుండా పగలు రేయి తేడా లేకుండా, మడిపల్లి, కంటాయపాలెం, గుర్తురు, జమస్తాన్ పురం, పత్తేపురం, పోలేపల్లి, సోమారం కుంట తండ గ్రామాల నుండి దాదాపు 20 ట్రాక్టర్లకు పైగానే అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని అయినా కూడా అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు మేధావులు పలు పార్టీల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఆకేరు వాగులో నీరు ఉన్నప్పటికీ నీటి నుండే ఇసుకను తోడి వేస్తున్నారు. ఇలాంటి అక్రమ దందాలకు అధికారుల అండదండలే పుష్కలంగా ఉన్నాయంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణా ఈ విధంగానే కొనసాగిస్తే భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతుల కుటుంబాలు రోడ్డున పడే రోజు దగ్గర్లోనే ఉన్నాయని, ఆకేరు వాగు పక్కన ఉన్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తొర్రూరు రెవిన్యూ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ స్పందించి, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి, అక్రమ ఇసుక రవాణాకు, కొమ్ముకాస్తున్న అధికారులు, నాయకుల పై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తాడో....? వేచి చూడాల్సిందే...?

-మండల రెవెన్యూ అధికారి సిబ్బంది లేరని దాటవేత ధోరణి సరికాదు.

తొర్రూరు మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో సిబ్బంది లేరని అక్రమ ఇసుక రవాణాను ప్రోత్సహించడం సరికాదని... స్థానిక డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి జగ్జీవన్ రావు విగ్రహం వరకు ఏ సెంటర్లో ఉన్న రోజు కనీసం 30 నుండి 40 ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టుబడతాయని తొర్రూరు పట్టణంలోని చాయ్ సెంటర్లు ప్రధాన కూడళ్లలో ప్రజలు పలు పార్టీల నాయకులు చర్చించుకోవడమే కాకుండా ఆరోపిస్తున్నారు. ఇకనైనా తొర్రూరు రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని కోరుకుంటున్నారు. లేనియెడల ఆకేరు వాగు ప్రాంత రైతులు స్థానిక తహసిల్దార్ కార్యాలయ ముట్టడి చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.

## మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో నిర్మాణం తీసుకురావాలి



శేరిలింగంపల్లి 22, ప్రజా స్వేచ్ఛ/ మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో నిర్మాణంలో భాగంగా నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తో మర్యాదపూర్వకంగా కలిసి పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం మరియు ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఎస్ సి చైర్మన్ గాంధీ కోరారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం, ప్రజా సౌకర్యార్థం మియాపూర్ చౌరస్తా నుండి ఇస్నాపూర్ వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం మరియు ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గతంలో శాసన సభ సమావేశాలలో నేను మాట్లాడిన సంగతి విదితమే నని ,వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాలు అదే స్థాయిలో ఉండాలనే లక్ష్యంతో ప్రజారవాణాను విస్తృత పరచాలనే ఉద్దేశ్యంతో, నగరం ఎంత పెరిగినా.. ఎన్ని పరిశ్రమలు వచ్చినా.. లక్షలాది మంది ప్రజలు వచ్చినా తట్టుకునేలా.. విశ్వనగరంగా ఎదగడానికి, అన్నిహంగులతో కూడిన నగరంగా హైదరాబాద్ను తీర్చిదిద్దేందుకు మెట్రోను నగరం నలువైపులా విస్తరించాలని ప్రజా సౌకర్యార్థం మియాపూర్ చౌరస్తా నుండి ఇస్నాపూర్ వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఈ రోడ్డు మీద మియాపూర్ చౌరస్తా, ఆల్విన్ చౌరస్తా ల మీదుగా నిత్యం రోజు వారిగా లక్ష కు పైగా వాహనాలు ప్రయనిస్తున్నాయి అని, ఈ టాఫిక్ ఇక్కట్లు తప్పడానికి రెండు చౌరస్తాల మీదుగా ఇస్నాపూర్ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని, ఈ విధానం ద్వారా నిర్మాణం సాఫీగా సాగునని, స్థలం సేకరణ, భవనాల తొలగిపు వంటి ఇతర అంశాలు అవసరం ఉండదు అని తక్కువ ఖర్చుతో త్వరితగతిన నిర్మాణం జరుగునని, ఫ్లై ఓవర్ నిర్మాణము సులభతరం అవుతుంది అని, వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పి ఎస్ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ లు లింక్ రోడ్లు వంటి అభివృద్ధి చేయడం అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి ,మాకు గౌరవంగా ఉందని చెప్పడానికి చాల సంతోషిస్తున్నాను అని ,అదేవిధంగా బ్రహ్మాండంగా ఫ్లై ఓవర్లు ,అండర్ బ్రిడ్జిలు, కొత్త రోడ్లు వేయడం జరిగినది అని పి ఎస్ సి చైర్మన్ గాంధీ మంత్రి దుద్దిళ్ల బాబు కి తెలియచేసారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించడం జరిగినది.

## వనపర్తి పట్టణ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన హరి ప్రసాద్



వనపర్తి అక్టోబర్ 22 ప్రజా స్వేచ్ఛ/ వనపర్తి పట్టణ ఎస్సైగా మంగళవారం బి,హరిప్రసాద్ పదవి బాధ్యతలు స్వీకరించారు. వనపర్తి ఎస్సై బి,హరి ప్రసాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హరి ప్రసాద్ వనపర్తి జిల్లా గోపాల్పేట్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ వనపర్తికి బదిలీపై వచ్చారు. వనపర్తి పట్టణ ఎస్సైగా పనిచేసిన జయన్న నాగర్ కర్నూల్ జిల్లా సిసిఎస్ ఎస్సైగా బదిలీపై వెళ్ళారు. శాంతిభద్రతల పరిరక్షణకు వనపర్తి పట్టణ ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆయన ప్రజలను కోరారు.

## గూప్ 1 పరీక్షలను ఎవరు ఆపలేరు

– ముదిగొండ రమేష్



వెల్దండ, అక్టోబర్ 22 ప్రజా స్వేచ్ఛ/ ప్రభుత్వం ఉద్యోగాల నియామకం చేపడుతుంటే ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని, పది సంవత్సరాలలో గ్రూప్ 1 నిర్వహించలేని వారు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుంటే వారి అక్కసు కక్కుతున్నారని వెల్దండ మండల ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్ అన్నారు. విలేకరుల సమావేశంలో మంగళవారం గ్రూప్ 1 పరీక్ష విషయం గురించి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం, విద్యార్థులను వాడుకోవడం ప్రతిపక్షాలకు అలవాటు కానీ, ప్రభుత్వం అప్పుడే 40 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని, ఈరోజు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగాలను భర్తీ చేయడం వారు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులు ప్రతిపక్షాల మాయలో పడకుండా కష్టపడి చదివి ప్రిలిమ్స్ పాసై ఉన్నారని, మెయిన్స్ పై దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని, ప్రజా పాలన అన్న విషయం మరవద్దని సూచించారు.